# సుమంగళి

(1965) ఆత్రేయ

కె.వి. మహదేవన్





పి. సుశీల

♫ ♫ ♫ ♫ ♫ ♫

ఆమె : కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి?

అతడు : కలలే

ఆమె : కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి?

అతడు : కలలే....

ఆమె : నా కలలో నీవే కనబడితే ఆ చొరవకు బలమేమి?

అతడు : మరులే...

ఆమె : మరులు మనసులే స్థిరపడితే ఆ పై జరిగేదేమి?

అతడు : మనువూ...

ఆమె : మనువై ఇద్దరు ఒకటైతే ఆ మనుగడ పేరేమి?

అతడు : సంసారం.....

ఆమె : కనులు కనులతో కలబడితే ఆ తగవుకు ఫలమేమి?

అతడు : కలలే...

♫ ♫ ♫ ♫ ♫ ♫

ఆమె : అల్లరి ఏదో చేసితివి, చల్లగ ఎదనే దోచితివి (మళ్ళీ)

అతడు : ఏమీ లేని పేదననీ నాపై మోపకు నేరాన్ని (మళ్ళీ)

ఆమె : లేదు ప్రేమకు పేదరికం నే కోరను నిన్నూ ఇల్లరికం (మళ్ళీ)

అతడు : నింగీ నేలకు కడు దూరం, మన ఇద్దరి కలయిక విడ్డూరం....

ఆమె : ॥కనుల కనులతో కలబడితే ॥